# చిల్కమర్రిలో స్వపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో ఎంఈవో మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 28: మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో మనోహర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, గంట్లవెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సత్యం, పారిజాత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధులకు బియ్యం, పండ్లు పంపిణీ


మాతాపితరుల సేవాసదనంలో బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రం సమీపంలోని మాతాపితరుల సేవాసదనంలోని వృద్ధులకు సపోర్ట్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేసన్ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, క్రాంతి కిరణ్, బాలకృష్ణ, శ్రవణ్‌కుమార్, పర్వతరెడ్డి, వీరభద్రరావు తిదతరులు పాల్గొన్నారు.


అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ చెందిన టైలర్లను హాస్య కవి, తెలుగు పండితుడు రాధాకృష్ణ సన్మానించారు. - షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 28

# విద్యార్థులకు నోటు పుస్తకాల అందజేత



కేశంపేట, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కొక్కళ్ల కుమార్ శుక్రవారం నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కొక్కళ్ల కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు చెందిన 70మంది విద్యార్థులకు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో నోటుపుస్తకాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సభ్యులు కైసర్, గ్రామస్తులు పల్లె అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


మొయినాబాద్: వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు


పెద్దఅంబర్‌పేట : తారామతిపేటలో విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

# ఘనంగా సైన్స్ దినోత్సవం

■ ఆకట్టుకున్న నమూనాలు ■ విద్యార్థులను అభినందించిన అధికారులు, హెచ్‌ఎంలు

జిల్లాలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ నమూనాలను రూపొందించి, ప్రదర్శించారు. వాటిపై వివరిస్తూ ఆకట్టుకున్నారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు అధికారులు, హెచ్‌ఎంలు విద్యార్థులను అభినందించారు. సైన్స్‌పై అవగాహన పెంచుకుని రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు.

- న్యూస్ నెట్‌వర్క్, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 28


కడ్తాల్ : బాలుర ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


కేశంపేట: కొత్తపేటలో విద్యార్థులు తయారు చేసిన సామాన్యశాస్త్ర ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో

# ప్రభుత్వ భూమిలో సరిహద్దు రాళ్ల ఏర్పాటు

కేశంపేట, ఫిబ్రవరి 28: ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసిన ఘటనలో పనులను నిలిపివేసిన రెవెన్యూ అధికారులు శుక్రవారం సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం.. కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 53/1లో ప్రభుత్వ భూమి ఉందని, పక్కనే సర్వే నెంబర్ 53/15లో పట్టా భూమి ఉందన్నారు. పట్టాభూమి ఉన్న వ్యక్తులు ప్రభుత్వ భూమిలోకి వచ్చి ఫెన్సింగ్ వేసే ప్రయత్నం చేశారని, విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి వెళ్లి పనులను నిలిపివేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఐ నివేధిత ఆధ్వర్యంలో సర్వేయర్ వెంకటేశ్ గ్రామానికి వెళ్లి ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి 2.27ఎకరాలను గుర్తించి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేశారన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మహేశ్, వీఆర్ఏ శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.


బైర్కాన్‌పల్లి ప్రభుత్వ భూమిలో సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

# కుత్బుల్లాపూర్‌లో స్వచ్ఛభారత్

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 28: మున్సిపాలిటీ పరిధిలోని కుత్బుల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు సుధాకర్, రేవతి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని అవినాశ్ కళాశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు. చెత్తాచెదారాలను తొలగించారు. పరిశుభ్రత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


కడ్తాల్‌లో మొక్క నాటుతున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్, ఫిబ్రవరి 28 : పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదని మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో... బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నాయకులు మొక్కలు నాటారు. అలాగే ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుశ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు గోపాల్, రమేశ్, చంద్రమౌళి, నాయకులు పాండునాయక్, కృష్ణ, శ్రీకాంత్, హెచ్‌ఆర్ మహేశ్, అంజి, సీహెచ్. మహేశ్, సురేశ్, ఇర్షాద్, వెంకటేశ్, కిషన్, శ్రీశైలం, సతీశ్, రామచంద్రయ్య, ఉపేందర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల బిల్లులను వెంటనే చెల్లించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాడి రైతులు

కడ్తాల్, ఫిబ్రవరి 28 : రెండున్నర నెలలుగా పాల బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పాలశీతలీకరణ కేంద్రం సమావేశ మందిరంలో పాడి రైతులు విలేకరులతో మాట్లాడారు. పాల బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం అలస త్వం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. 75 రోజులుగా పాల బిల్లులు చెల్లించకపోవడంతో పశు పోషణ భారంగా మారిందని తెలిపారు. సకాలంలో పాల బిల్లులు రాకపోవడంతో పశువులకు దాణా, మేత, మందుల కోసం అప్పులు చేసే పరిస్థితి దాపురించిందని వాపోయారు. మార్చి 5లోపు పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను చెల్లించని పక్షంలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి 'పాడి రైతుల-పోరుబాట' పేరిట సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాడి రైతులు కడారి రామకృష్ణ, చేగూరి మహేశ్, నార్లకంటి శేఖర్, నాయకులు హెచ్‌ఆర్.మహేశ్, కేశని రవి, కూకుట్ల మహేశ్, కేశని శివ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్,ఫిబ్రవరి 28 : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అత్యంత పురాతన ఎలికట్ట అంబ భవానీమాత ఆలయానికి మొగిలిగిద్దకు చెందిన కక్కునూరి వెంకటేషం గుప్తా రూ.3లక్షల విలువ చేసే 2.8కిలోల వెండి ధార ప్రాతను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం గుప్తాను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## ఫ్లెక్సీ, ప్రింటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్‌గౌడ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 : ఫ్లెక్సీ, ప్రింటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నానికి చెందిన బూర శ్రీదర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన ఫ్లెక్సీ, ప్రింట ర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శివాలయంలో చోరీ

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 28: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలోని శివాలయంలో గురువారం రాత్రి చో రీ జరిగింది. ఆలయంలోని రెండు హుండీ లు, ఒక లైట్‌ను గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## నేడు మాదిగ అమరవీరుల దినోత్సవం

ఆమనగల్లు, ఫిబ్రవరి 28 : మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని మార్చి ఒకటో తే దీన మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ పిలుపునిచ్చారు. ఆమనగల్లులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించే దినోత్సవానికి హాజరు కావాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆమనగల్లు, ఫిబ్రవరి 28 : పోలేపల్లి 33 కేవీ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపుల భాగంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని ఉన్న పోలేపల్లి, చెన్నంపల్లి, సింగంపల్లి, చంద్రాయాన్‌పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి


షాబాద్‌లో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 28: గ్రామీణ క్రీడకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో దివంగత నేత రాజేందర్‌రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ.50లక్షలతో షాబాద్‌లో స్టేడియం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు మహేశ్‌యాదవ్, రమేశ్‌యాదవ్, ధనుంజయ్, ఎల్.నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జడల రాజేందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, రాందేవ్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ఇమ్రాన్, మల్లేశ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

మంచాల, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని అస్మత్‌పూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్ గూడలో మండల స్థాయి వాలీబాల్ టోర్న మెంట్‌ను పోలమోని మనోజ్ కుమార్, శివ జ్ఞాపకార్థం నిర్వహించారు. టోర్నమెంట్‌లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బ్లాక్ వారియర్స్ టీమ్‌కు రూ.10 వేలు, రెండో బహుమతి శివ టీమ్‌కు రూ. 5వేల నగదుతో పాటు షీల్డును అందజేశారు. కార్యక్రమంలో పోలమోని సుధాకర్, ఎం.ప్రభాకర్, సీహెచ్ సతీశ్, యాదయ్య, పీ సురేశ్, ఎం మల్లేశ్, పీ జంగయ్య, జలీల్, గంట ఆనంద్, గంట లింగం తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

యాచారం, ఫిబ్రవరి 28 : ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఎంపీవో శ్రీలతతో కలిసి ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, మూత్రశాలలు మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, బెంచీలు, సీసీ కెమెరాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, సిబ్బంది ఉన్నారు.


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, తదితరులు

# పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి


మల్లారెడ్డిగూడలో పశువులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ స్రవంతి

షాబాద్, ఫిబ్రవరి 28: పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని షాబాద్ మండల పశువైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు జాగ్రతలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బలరాం, బాలమణి, శ్రీకాంత్, బాల్‌రాజ్, సాయి, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 49వ రోజూ కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 28 : శంకర్‌పల్లి మండలంలోని కొండకల్, వెలిమెల తండా శివారులోని లంబాడ గిరిజనులు తమ 80 ఎకరాల బిలాదాకాల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 49వ రోజుకు చేరాయి. దీక్షలో పాల్గొన్న గిరిజన భూ బాధితులు మాట్లాడుతూ.. ఆక్రమిత భూముల కోసం చేపట్టిన న్యాయం దీక్ష చేపట్టి 49 రోజులు అయినా మాకు న్యాయం జరుగకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మా భూములు తిరిగి మాకు ఇప్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. రిలే నిరాహార దీక్షలో పి.లక్ష్మణ్, జనార్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్‌రెడ్డి, గోపి, సోనిబాయి, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



నందిగామ, ఫిబ్రవరి 28 : నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన యువనేత కేశమోని సదర్ శ్రీనుయాదవ్ పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందిగామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షలలో 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.15వేలు. 9.8జీపీఏ సాధించిన వారికి రూ.10వేలు. 9.7జీపీఏ సాధించిన వారికి రూ.5వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత


దాత బాపిరాజును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 28 : చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన దాత బాపిరాజు ఆలయ నిర్మాణంలో భాగంగా తన వంతు సహకారంగా రూ.21 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత బాపిరాజును ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూషాసత్తయ్యగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాములు గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్ మండలాలకు చెందిన 27మంది లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే యాదయ్య సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. - చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 28

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఏసీపీ రాజు

యాచారం, ఫిబ్రవరి 28 : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి పోలీసులు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత

కేశంపేట, ఫిబ్రవరి 28: కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్యలకు పంచాయతీ రాజ్ శాఖలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీకాంత్‌యాదవ్, మమతలు శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల నుంచి కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాన్ని చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం వేతనాలు చెల్లించని పక్షంలో మార్చి 3 నుంచి సమ్మెకు వెళ్తామని, సమ్మె నోటీసును స్థానిక ఎంపీడీవో, ఎంపీవోలకు అందజేశామన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని కోరారు.

## ఆటో బోల్తా.. 12 మందికి గాయాలు

షాద్‌నగర్, ఫిబ్రవరి 28 : స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఓ ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటన షాద్‌నగర్ శివారులో శుక్రవారం ఉదయం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని శ్రీ సత్యసాయి ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఎప్పటి లాగానే నందిగామ మండలం వీర్లపల్లి, అప్పారెడ్డిగూడ, చర్ల అంతిరెడ్డి గ్రామాల నుంచి ఆటోలో ఎక్కి షాద్‌నగర్ వైపు వస్తున్నారు. ఆటో షాద్‌నగర్ శివారులోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలోకి రాగానే అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న 15 మంది విద్యార్థులకు 12 మందికి గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో ముందు వెళ్తున్న బైక్ టైర్ ఫంక్చర్ కావడంతో ఆకస్మాత్తుగా బైక్ రోడ్డుపై పడిపోయిందని, పడిపోయిన బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ ఆటోకు బ్రేకులు వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. గాయపడిన విద్యార్థులను షాద్‌నగర్ సర్కార్ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ విద్యార్థులను పరామర్శించారు.

## నేడు రైతులకు అవగాహన సదస్సు

ఆమనగల్లు, ఫిబ్రవరి 28 : పట్టణంలోని రైతు వేదిక భవనంలో శనివారం ఉదయం 10.30 గంటలకు వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సుపై బడ్జెట్ ప్రాముఖ్యత అనే అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏవో శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హజరు కానున్నట్లు ఏవో తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.